

చక్కని జీవితానికి రెండు చుక్కలు

లోపలి పేజీల్లో

సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
సోమవారం
29 -6 -2026
పేజీలు 7



# రాజీవ్ యువ వికాసం..

# అపహాస్యం?

3లో




## యువతకు రుణాలేవి..?

## ఎదురుచూస్తున్న వైనం

**రామారెడ్డి జూన్ 28 (సాక్ష్యం)**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్దపీటగా గొప్పగా ఆదుకుంటామని రాజీవ్ యువ వికాస్ పథకం పేరుతో లబ్ధిదారులను ఎంపిక చేసి కోటీశ్వరులను చేస్తాం అనే సంకల్పంతో సరికొత్త ప్రణాళికతో పథకాన్ని గతంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం రాజీవ్ యువవికాసం పథకం కింద యువతకు సబ్సిడీ రుణాలను అందించి ప్రోత్సహించే ఉద్దేశంతో గత సంవత్సరం 2025 సుమారు ఫిబ్రవరి, మార్చ్ లో ప్రజా ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం కోసం రూ.6 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు వెల్లడించింది.

# రైతన్న దిగాలు

## -తడిసి తడవని భూములు

## -బిక్కు బిక్కు మంటూ విత్తనాలు విత్తుతున్న రైతన్నలు

4లో

**సదాశివనగర్, జూన్ 28 (సాక్ష్యం)**

సదాశివనగర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో వర్షాలు కురువకపోగా చిన్నపాటి వర్షాలతో తడిసి తడవని నేలతో తెచ్చిన విత్తనాలు విత్తుతూ వాన దేవుడా కరుణించు అంటూ రైతన్నలు వేడుకుంటున్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు



## రామారెడ్డి లో...

**రామారెడ్డి జూన్ 28 (సాక్ష్యం)**



రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని డా. ఎం.సురేష్, వైద్యాధికారి తెలిపారు. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో టీకా కార్యక్రమాన్ని వివిధ పోలియో బూత్లలో విజయవంతంగా మండల పరిధిలో మొత్తం 18 పోలియో బూత్లను ఏర్పాటు చేసి, 0--5 సంవత్సరాల వయస్సు గల 2,121 మంది పిల్లలను లక్ష్యంగా తీసుకోగా, నేడు 2,086 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.అంటే సుమారు 98 శాతం లక్ష్యం సాధించబడింది.ఇంకా మిగిలిన అర్హత గల పిల్లలకు రెండు రోజుల పాటు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఏ ఒక్క అర్హత గల చిన్నారి కూడా మిస్ కాకుండా 100 శాతం పోలియో టీకాలు అందించడమే లక్ష్యమని డా. సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు చురుకుగా పాల్గొన్నారు. అలాగే ఫీల్డ్ సూపర్వైజర్లు జార్జ్, రాజమణి, శ్రీహరి మరియు ఫార్మసిస్ట్ రాజు, ప్రజా ప్రతినిధులు అదేవిధంగా రామారెడ్డి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారికి రెండు చుక్కలు వేయడం జరిగింది, అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యక్రమం విజయవంతం కావడానికి విశేష సహకారం అందించారు.



## బీబీపేట్‌లో

**బీబీపేట్ సాక్ష్యం జూన్ 28**

బీబీపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సాత్విక సాయి మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, వివిధ వార్డు సభ్యులు, డా.శిరీష, వైద్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.



## ధర్మారావుపేట్ లో

**సదాశివనగర్, జూన్ 28 (సాక్ష్యం)**

సదాశివనగర్ మండలం ధర్మారావుపేట్ గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో నివారణ చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ ఉమర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి. మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామంలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమర్, ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది పిలుపునిచ్చారు.

## కన్నాపూర్ లో

**రామారెడ్డి జూన్ 28 (సాక్ష్యం)**

రామారెడ్డి మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యక్రమం లో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిచారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, ఉపసర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, ఆశా వర్కర్ లు, భూదేవి, అంగన్వాడీ సిబ్బంది. గ్రామ మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.






## గుర్జాల్ తండాలో

**గాంధారి, జూన్ 28 (సాక్ష్యం)**

గాంధారి మండలంలోని గుర్జల్ తాండలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర లబన సమాజ్ అధ్యక్షుడు బస్సి తాన్ సింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలను వేశారు.అనంతరం బస్సి తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో వారికి పోలియో వంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సాయంత్రం వరకు అందుబాటులో ఉండే ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దీపిక, అంగన్‌వాడీ టీచర్లు హరిప్రియ, సునీత (వంద్రికల్ కల్), గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో

**గాంధారి జూన్ 28 ( సాక్ష్యం)**


ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నుంచి సంపూర్ణ రక్షణ కల్పించేందుకు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని గాంధారి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్ స్టాండ్ లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఎన్ఎం జయసుధ, హెల్త్ అసిస్టెంట్ రంగరాజన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకురావాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం.. అపహాస్యం?

రామారెడ్డి జూన్ 28 (సాక్ష్యం)

**రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్దపీటగా గొప్పగా ఆదుకుంటామని రాజీవ్ యువ వికాస్ పథకం పేరుతో లబ్దిదారులను ఎంపిక చేసి కోటీశ్వరులను చేస్తాం అనే సంకల్పంతో సరికొత్త ప్రణాళికతో పథకాన్ని గతంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం రాజీవ్ యువవికాసం పథకం కింద యువతకు సబ్సిడీ రుణాలను అందించి ప్రోత్సహించే ఉద్దేశంతో గత సంవత్సరం 2025 సుమారు ఫిబ్రవరి, మార్చ్ లో ప్రజా ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకం కోసం రూ.6 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు వెల్లడించింది.**



**- ప్రజా ప్రభుత్వంలో యువతకు పెద్దపీట..?**

**- యువతకు రుణాలేవి..?**

**- రాజీవ్ యువ వికాసం కోసం ఎదురుచూపులు..?**

**- ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరాశ**

**- 6000 కోట్ల రుణాల మంజూరు ప్రక్రియ..!**

### యువతకు పత్తాలేని రుణాలు..?

రాజీవ్ యువ వికాసం కోసం సుమారు ఏడాదిన్నరగా ఎదురుచూపులు రాష్ట్ర యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ప్రతి ఏటా సుమారు ఒక్కో నియోజవర్గం ద్వారా 5,000 మందికి ఉపాధి కల్పించే దిశగా ఈ పథకం కోసం రూ.6 వేల కోట్లు గతంలోని కేటాయిస్తున్నాం అని కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రకటనకు నిరుద్యోగులు గంపెడు ఎంతో ఆశతో మీ సేవల చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్న వైనం.

### ఏడాదిన్నర దాటినా పథకం నోచుకోలేదు..?

గత సంవత్సరం 2025 జూన్ నెలలో రాష్ట్రావిర్భావ వేడుకల సందర్భంగా ఆ రుణాలను మంజూరు చేస్తామని ప్రభుత్వం ఎంతగానో ఆశలు పెట్టింది. తీరా ఈ సంవత్సరం జూన్ పూర్తవుతున్న కూడా ఏ ఒక్కరికీ పైసా కూడా సబ్సిడీ రూపంలో అందలేకపోయింది.

### చేసుకున్న దరఖాస్తులు భద్రమేనా..?

ప్రభుత్వం నుండి సబ్సిడీ లభిస్తుందని గంపెడు ఆశతో నిరుద్యోగ యువత తమ ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఖర్చు చేసి కూడా సమయం కేటాయించి కార్యాలయంలో తమ ఆన్లైన్ ప్రకారం అందజేసి ఏడాదిన్నర దాటినా కూడా యువతీ యువకులు దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తులు ఉన్నాయా? లేవా? అంతుచిక్కని పరిస్థితి నెలకొన్నది. రుణ సదుపాయాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16.23 లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రస్తుతం ఎదురుచూపులే మిగిలాయి. 16.23 లక్షల మంది దరఖాస్తులు రాజీవ్ యువవికాసం పథకం కింద యువతకు సబ్సిడీ రుణాలను ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం 2025 ఫిబ్రవరిలో ప్రకటించింది. పథకం కోసం రూ.6 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు వెల్లడించింది. ప్రతీ నియోజకవర్గంలో సుమారు 5,000 మంది యువతకు 2025 జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు రుణాలను మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ పథకం కింద రుణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 16,23,643 మంది యువతీ, యువకులు దరఖాస్తు చేసుకొన్నారు. ఇప్పటికీ ఒక్కరికీ కూడా ఏ ఒక్క రుణం కూడా మంజూరు కాలేదు.?

### ఈ యొక్క పథకం....!

రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు 10నుంచి 30 శాతం వరకు సబ్సిడీ రుణాల కోసం 2025 ఏప్రిల్14 వరకు ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. 5 రకాల యూనిట్లుగా విభజన

సబ్సిడీ రుణ మొత్తాన్ని 5 రకాల యూనిట్లుగా రాష్ట్ర ప్రభుత్వం విభజించింది. కేవలం రూ.50వేల యూనిట్ మాత్రమే వంద శాతం సబ్సిడీతో అందించనున్నట్టు తెలిపింది. ఆపైన అంటే రూ.1లక్ష యూనిట్‌లో రూ.90 వేలు ప్రభుత్వం వాటా సబ్సిడీ 10 వేలు దరఖాసుదారుని వాటా గా రుణం అందించాలి., రూ.2లక్షల యూనిట్‌లో రూ.1.60 లక్షలను ప్రభుత్వం అందిస్తే మిగతా రూ.40 వేలను బ్యాంకు షూరిటీగా లబ్ధిదారుల తరపున రుణంగా అందించడం ముఖ్య ఉద్దేశం. రూ.3 లక్షల యూనిట్‌లో రూ.2.10 లక్షలను ప్రభుత్వం వాటా సబ్సిడీ మిగతా రూ.90 వేలను బ్యాంకు రుణంగా చూపించాలి. రూ.4 లక్షల యూనిట్‌లో రూ.2.80 లక్షలను ప్రభుత్వం, మిగతా రూ.1.20 లక్షలను బ్యాంకు లబ్ధిదారులు వాటాగా బ్యాంకులు ఒప్పుకోవాలి. అనే సదుర్దేశంతో రుణాలను యువతీ యువకులకు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద దృక్పథంతో నిర్ణయించింది.

### రుణాల పంపిణీ ఈ విధంగా..!

5 విడతల్లో మంజూరుకు లబ్ధిదారులను ఎంపిక చేసి 5 విడతల్లో రుణాలను మంజూరు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. 2025 జూన్‌లో రూ.50 వేల నుంచి లక్ష యూనిట్‌ను 85,000 మందికి, జూలైలో రూ.1లక్ష-2లక్షల యూనిట్లను ఒక లక్ష మందికి, ఆగస్టులో రూ.2లక్షల-3లక్షల యూనిట్లను మరో లక్ష మందికి, సెప్టెంబర్‌లో రూ.2లక్షలు-4లక్షలు యూనిట్లను ఇంకో లక్ష మందికి, అక్టోబర్‌లో రూ.2లక్షల-4లక్షల యూనిట్లను 1,08,234 మందికి అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. మొత్తంగా ఈ పథకం ద్వారా యువతీ యువకులకు ప్రభుత్వం ద్వారా 4,93,234 మందికి రూ.6,250.50 కోట్ల సబ్సిడీ రుణాలను అందనున్నాయి. అని పత్రికా ప్రకటనలు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలపడం జరిగింది.

ఆర్‌వైవీ పథకం కింద సుమారు 4,93,234 మందికి మాత్రమే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్హుల ఎంపికకు 2025 ఫిబ్రవరిలోనే మార్గదర్శకాలను జారీ చేసినట్టు సమాచారం..? జనాభా దామాషా, క్యాటగిరీల వారీగా రిజర్వేషన్ల ఆధారితంగా అర్హుల నుండి సేకరించిన యూనిట్లకు గత సంవత్సరం 2025 మే 20లోగా అర్హులను మండలస్థాయి కమిటీలు ఎంపిక చేయాలి. అనే ఉద్దేశంతో తదుపరి ఆ జాబితాను ఆ జిల్లా కమిటీలు గత సంవత్సరం జూన్, జూలై, 31లోగా తుది జాబితాను సిద్ధం చేసి, ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులను ప్రకటించాలి. గత సంవత్సరం 2025 జూన్ 2 నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ఆ రోజుల్లో రెండు నెలల ముందు నుంచే సర్కార్ యువతి యువకులకు గంపెడు ఆశలను పెట్టింది. ప్రొసీడింగ్ ఆర్డర్స్ సిద్ధం చేయాలని అధికారులకు ప్రేరేపించడం జరిగింది. ఇందులో కొందరు అప్పటి ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు యూనిట్ల మంజూరు విషయంలో ఉత్సాహం చూపించారు.?

### ఇప్పటికీ అర్హుల జాబితా..?

లక్షలోపు రుణాలకే దిక్కులేదు

తొలుత రుణాల మంజూరు ప్రక్రియను చేపట్టిన హడావుడి చేసిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం లక్షలోపు రుణాలను సైతం ఇప్పటికీ ఇవ్వలేకపోయింది. దరఖాస్తుదారుల్లో దాదాపు 70 శాతం మంది యువతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభ దశలోని మొండిచెయ్యి చూపింది. సబ్సిడీ రుణాల కోసం వచ్చిన 16,23,643 దరఖాస్తుల్లో దాదాపు 75 శాతానికి పైగా అప్లికేషన్ దరఖాస్తులు కేవలం 4 లక్షల లోపు యూనిట్లకే దరఖాస్తులు పెట్టుకొన్నట్టు అధికారిక గణాంకాలే వివరించాయి. కేవలం 3లక్షల యూనిట్లను మాత్రమే మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఈ యూనిట్లలో కోత విధించాలని ప్రభుత్వం, 50 వేల రూపాయల నుంచి ఒక లక్ష రూపా యల యూనిట్లకే ప్రాధాన్యం ఇవ్వాలని, తద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు అందరూ ఉన్నాయని ప్రభుత్వానికి ఆలోచన గతంలో అందుకు అనుగుణంగా అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసింది. యూనిట్లను మార్పు చేసేందుకు ఎంపీడీవోలకు అవకాశం కల్పించింది. ఎంపీడీవో లాగిన్ నుంచి యూనిట్లను మార్పు చేయొచ్చని తెలిపినప్పటికీ అప్లికేషన్ దరఖాస్తు ఫారం లను ఎడిట్ చేయలేకపోతున్నామని గతంలో కొందరు ఎంపీడీవోలు తెలిపారు? ఏది ఏమైనా పనికి రోజులు గడుస్తున్నా కొద్ది నిరుద్యోగుల ఆశలు నిర్వీర్యం అవుతున్న సందర్భంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే పకడ్బందీగా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారునికి రుణాలు అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకొని అదేవిధంగా బ్యాంకర్లను ప్రోత్సహించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల లబ్ధిదారులు కోరుతున్నారు.



## భార్య ఫోన్ ఎత్తలేదని..

**మనస్తాపం.. ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య**

గాంధారి, జూన్ 28 (సాక్ష్యం)



గాంధారి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు భార్య ఫోన్ లిఫ్ట్ చేయలేదనే మనస్తాపంతో ఉ రివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి గ్రామానికి చెందిన భోగం రవీందర్ (30), తండ్రి నారాయణ, శనివారం మద్యం మత్తులో తన భార్యకు ఫోన్ చేయగా ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అనంతరం సంగేమ్ రేవు శివారులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్. ఐ వెల్లడించారు.



## సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

**సదాశివనగర్, జూన్ 28 (సాక్ష్యం)**

సర్ కార్యక్రమాన్ని గ్రామస్థాయి అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఆదివారం ఉ మ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అన్నారు. బొంపల్లి గ్రామంలో సర్ కార్యక్రమం ఎస్సీ కాలనీలో గ్రామ జిపిఓ స్వామి. ఇతర సిబ్బంది చేపడుతున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లిన మాజీ జెడ్పిటిసి ఇటు అధికారులతో అటు ప్రజలతో కొద్దిసేపు మాట్లాడారు. సర్ కార్యక్రమంలో మీకు అందజేస్తున్న దరఖాస్తులను పూర్తి చేయాలని అలాగే ఉద్యోగరీత్యా మీ పిల్లలు ఇక్కడ లేకపోయినా వారి వివరాలను నమోదు చేసి అధికారులకు అందజేయాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అందుకు అధికారులు కూడా సహకరించాలన్నారు.గతంలో గ్రామంలో చాలా మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయాయని వాటిని కూడా జాబిలో పొందుపరిచే విధంగా చూడాలని సూచించారు. గ్రామాల నుండి బ్రతుకుతెరువు కోసం పట్టణాలకు వలసగా వెళ్లిన కుటుంబాలను గుర్తించి వారి వివరాలను కూడా సేకరించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు కూడా సహకరించాలని 18 సంవత్సరాల నుండి పిల్లలు ఉంటే పామ్ నెంబర్ 06 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంటా మాజీ మండల ఎస్సీ సెల్ నాయకుడు నరసాపురం లింగం. గద్దల రాజయ్య పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న దిగాలు

**వ్యవసాయ పనులకు వేళాయె-**
**వర్షాలు లేక రైతన్నకు దిగులాయే**
**-తడిసి తడవని భూములు**
**-బిక్కు బిక్కు మంటూ విత్తనాలు విత్తుతున్న రైతన్నలు**



**సదాశివనగర్, జూన్ 28 (సాక్ష్యం)**

సదాశివనగర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో వర్షాలు కురువకపోగా చిన్నపాటి వర్షాలతో తడిసి తడవని నేలతో తెచ్చిన విత్తనాలు విత్తుతూ వాన దేవుడా కరుణించు అంటూ రైతన్నలు వేడుకుంటున్నారు. అధిక ధరల కు విత్తనాలు తెచ్చి సాగు భూముల్లో విత్తనాలు విత్తగా విత్తనాల మందం అన్న పైసలు వస్తాయా రావా అంటూ రైతన్నలు ఆకాశం వైపు ఎదురుచూస్తూ కరుణించు అంటూ రైతన్నలు తడిసి తడవని భూముల్లో విత్తనాలు విత్తుతున్నారు. పోసిన నారుమండ్లు సరిగ్గా తడవక సాగు చేసేదెలా వన దేవుడా కరుణించు అంటూ రైతన్నలు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. ఇకనైనా కరుణించి వర్షాలు కురిపించి అన్నదాతలు ఆకలి తిరుచాలంటూ భగవంతునిపై నమ్మకంతో తడిసి తడవని భూముల్లో విత్తనాలు విత్తుచున్నారు. ఒకపక్క నీటి తిప్పలు వర్షాలు లేక మరోపక్క అన్నదాతలకు విత్తనాల అప్పు తిప్పలు ఏ విధంగా తీర్చేది వర్షాలు కురిపించి వర్షాధారణ రైతన్నలకు అనుకూలంగా ఉందంటూ రైతన్నలు వాపోతున్నారు.

## నేడు గాంధారిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**గాంధారి జూన్ 28 (సాక్ష్యం )**



గాంధారి మండలంలో సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 12.30 గంటలకు గాంధారి టౌన్‌లో మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు తిమ్మాపూర్ గ్రామంలో మహిళా సంఘం సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నారు. అలాగే చిన్నపోతంగల్, పిస్కిల్ గుట్ట తాండా, నేరల్ తాండా, వంద్రికల్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సింగసాని శ్రీనివాస్ కోరారు.



## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**మండల యూత్ అధ్యక్షుడు గండ్ల రంజిత్**

**రామారెడ్డి జూన్ 28 (సాక్ష్యం)**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ఎల్లారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు సర్ధార్ నాయక్ ఆదేశానుసారం రామరెడ్డి మండలం కన్నాపూర్ తాండ గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాండ్ల రంజిత్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ కమిటీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రంజిత్,ఎంవైఎఫ్ యూత్ అధ్యక్షుడు సాయి పేట హరీష్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క యువకుడు పార్టీకి పని చేయాలని అధిష్టానం మేరకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాట్రోత్ మహిపాల్,ని ఉపాధ్యక్షులు గుగ్లోతు నవీన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాయిలో విజయవంతంగా

# పల్స్ పోలియో

**కామారెడ్డి రూరల్, జూన్ 28: సాక్ష్యం**

కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ పోలియో నివారణ చుక్కల మందును అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్



మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారులను పోలియో వ్యాధి నుంచి రక్షించడంలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు.

కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమానికి సహకరించి తమ పిల్లలకు చుక్కల మందు వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు భాస్కర్ రాజు బాలరాజు నర్సింలు శేఖర్ గౌడ్ సాయి గాడు తదితరులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు, సిబ్బంది సూచించారు.



## చిన్నారులకు పోలియో చుక్కలు

**కామారెడ్డి టౌన్ జూన్ 28 (సాక్ష్యం)**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చిన్నారుల భవిష్యత్తు మేల్కొని అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో రెండు చుక్కలు వేయాలని ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలియో బూత్‌లను ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, సర్పంచులు వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు పలు కేంద్రాల్లో స్వయంగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. మిగిలిన చిన్నారులకు మరుసటి రోజుల్లో పల్స్ పోలియో బూత్‌లకు రాలేకపోయిన పిల్లలను గుర్తించి, వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవడానికి రాబోయే రెండు రోజుల్లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయనున్నారు.



## కిష్టాపూర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

**బిర్కూర్, జూన్ 28 (సాక్ష్యం):**

బిర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బాన్సువాడ మన్నెవ్వ గంగోండ, ఉప సర్పంచ్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉప సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో పోలియో వంటి వ్యాధులను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. సాయంత్రం వరకు అందుబాటులో ఉండే ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు సవిత, సరిత, గ్రామస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత
# సమాజ నిర్మాణానికి సహకరించాలి

**క్యాసం తండాలో**

**ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ భూక్య శ్రీనివాస్ పిలుపు**



**కామారెడ్డి రూరల్ జూన్ 28 సాక్ష్యం**

కామారెడ్డి మండలం, క్యాసం పల్లి తండా: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి తండా గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో నివారణ చుక్కలను అందించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుకన్య, ఆశా వర్కర్ జ్యోతి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ, తల్లిదండ్రులకు పోలియో వ్యాధిపై అవగాహన కల్పించారు. పిల్లలకు సమయానికి అన్ని టీకాలు వేయించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ సుకన్య, ఆశా వర్కర్ జ్యోతి, గ్రామంలోని చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఉగ్రవాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

## లబ్ధిదారురాలు సలీమాకు రూ.33,500 ఆర్థిక సహాయం అందజేత



**కామారెడ్డి, జూన్ 28 ( సాక్ష్యం**

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామానికి చెందిన సలీమాకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కింద మంజూరైన రూ.33,500 విలువైన చెక్కును ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని లబ్ధిదారురాలు సలీమాకు శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారురాలు సలీమా మాట్లాడుతూ, తనకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని, రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడింది.

## ఇస్రోజీవాడలో పల్స్ పోలియో

కామారెడ్డి రూరల్, జూన్ 28: సాక్ష్యం

కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఆదివారం ఉదయం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో నివారణ కోసం పల్స్ పోలియో చుక్కల మందును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ 5వ వార్డు సభ్యులు సంతోష్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృపారాణి, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు కల్పన, సావిత్రి, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు.



# చిన్న మల్లారెడ్డి లో పల్స్ పోలియో

**ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు**
**ప్రజలు పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు పిలుపు**

**కామారెడ్డి రూరల్ జూన్ 28 సాక్ష్యం**

కామారెడ్డి మండలం, చిన్న మల్లారెడ్డి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని చిన్న మల్లాడి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో నివారణ చుక్కలు వేయించి, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి అమూల్యమైన సంపద అని అన్నారు. ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా



ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేశారని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలకు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం అన్న కుమారి, జీపీఓ చిరంజీవి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేయించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

## నందివాడలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ

**బీఎల్‌వోతో కలిసి కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం**

కామారెడ్డి రూరల్ జూన్ 28 సాక్ష్యం

తాడ్వాయి మండలంలోని నందివాడ, గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నందివాడ గ్రామంలో ఆదివారం బీఎల్‌వోతో కలిసి ఇంటింటా ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా బీఎల్‌వోతో కలిసి కాంగ్రెస్ పార్టీ నందివాడ గ్రామ అధ్యక్షుడు కానగళ్ల బాలసాయిలు, ఉపాధ్యక్షుడు మంత్రి నారాయణ, వార్డు సభ్యుడు ఖానాపూర్ సంతోష్‌రావు, గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు. ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం ఎంతో ముఖ్యమని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు సహకరించి, తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## రాఘవపూర్‌లో పల్స్ పోలియో

**కామారెడ్డి, రూరల్ జూన్ 28 (సాక్ష్యం**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల మందును వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ మాట్లాడుతూ, దేశం పూర్తిగా పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గ్రామంలోని ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాల కోసం ప్రతి తల్లిదండ్రులు పల్స్ పోలియో కార్యక్రమానికి సహకరించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## క్యాసంపల్లిలో పల్స్ పోలియో

**కామారెడ్డి రూరల్ జూన్ 28 సాక్ష్యం**

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నివారణ చుక్కలను వైద్య సిబ్బంది అందించారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. గ్రామ ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని



విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## రామారెడ్డిలో పల్స్ పోలియో

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన 6వ వార్డు సభ్యురాలు చౌకి చిన్నలక్ష్మి**

**రామారెడ్డి, జూన్ 28: సాక్ష్యం**

రామారెడ్డి మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో నివారణ కోసం పల్స్ పోలియో చుక్కల మందును అందించారు.

ఈ సందర్భంగా 6వ వార్డు సభ్యురాలు చౌకి చిన్నలక్ష్మి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా పల్స్ పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,



ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలియో వ్యాధి నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని నిర్వాహకులు కోరారు. గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రాజస్తాన్ ఆదివాసీ ధీరులు నానక్ భీల్ – కాళీ భాయి

గుమ్మడి లక్ష్మీ నారాయణ,ఆదివాసీ రచయితల వేదిక

**రామారెడ్డి జూన్ 28 (సాక్ష్యం)**
**ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం 1857 - 1947 స్వాతంత్ర్య ప్రాప్తి వరకు అమర వీరుల గాధలలో సంపూర్ణ సమాజంతో పాటు ఆదివాసీ వీరులు ఎందరో ఉన్నారు. రాజస్థాన్ లో బ్రిటిష్ ప్రభుత్వ అండతో పెత్తందారులు అక్కడి వనవాసులను అనేక రకాలుగా పీడించేవారు. దీనికి విరుద్ధంగా కొందరు దేశభక్తులు ప్రజా మండలిని స్థాపించి గిరిజనులను చైతన్య పరుస్తూ పాఠశాలలను నడిపారు. అప్పటి జిల్లా అధికారి అయిన మహారావల్ విద్యాలయాలు అవసరం లేదని ప్రకటించాడు. చదువుకున్న వాళ్ళు తమ అధికారాలను గుర్తించి ప్రశ్నిస్తారని గ్రామాల్లో చదువు అవసరం లేదు అని చెప్పాడు. కాని చాలామంది అధ్యాపకులు తమ ప్రాణాలను అడ్డుపెట్టి పాఠశాలలను నడిపిస్తూ ఉండేవారు.**



రాజస్థాన్లో గిరిజన రైతు భేరూలాల్ భీల్ కుటుంబంలో జన్మించిన నానక్ భీల్, బరడ్ ఉద్యమం పేరిట గొప్ప పోరాటాన్ని సాగించాడు. ఈయన 1890 రాజస్థాన్ బరడ్ క్షేత్రంలోని ధనేశ్వర్ గ్రామంలో జన్మించాడు. ఈయన ధైర్యమంతుడు మరియు గొప్ప దేశభక్తుడు. ప్రతినిత్యం గ్రామాల్లో తిరుగుతూ జెండా గీతాలతో ప్రతి ఒక్కరిని జాగృతం చేస్తూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సందేశాన్ని అందించేవాడు. 1923 జూన్ 13వ తారీఖున కిసాన్ సమ్మేళనంలో వచ్చిన వారిని అందరిని ఉ ద్దేశించి ప్రసంగిస్తూ ఉండగా, హఠాత్తుగా ఆంగ్లేయులు కాల్పులు జరిపారు. జెండా చేత్తో పట్టుకుని వారికి ఎదురు నిలిచాడు. ఆ కాల్పుల్లో మూడు తుపాకీ గుళ్ళు నానక్ భీల్ గుండెల్లో నుంచి దూసుకుపోయాయి. 32 సంవత్సరాల నానక్ భీల్ జెండా గీతం గానం చేస్తూనే ప్రాణాలు వదిలాడు. అతని త్యాగం వృధా పోలేదు. అప్పటి ప్రజలందరూ ఆయన జెండా గీతాలను గానం చేస్తూనే ఉండేవారు. ఇప్పటికీ నానక్ భీల్ నేర్పిన జెండా గీతాలు పుస్తక రూపంలో ఉన్నాయి. రాజస్థాన్ లో వీర నానక్ భీల్ బలిదాన దినోత్సవాలు జరుపుకుంటారు. స్మారక స్థూపాలు కూడా ఏర్పాటు చేసుకున్నారు.

**భీల్ జనజాతికి చెందిన 13 సంవత్సరాల కాళీ భాయి అనే వీర బాలికకు గ్రామంలోని పాఠశాల గురువుగారు అంటే అమిత భక్తి. తాను ప్రతీ రోజు బడికి వెళ్ళలేకపోయినా.. గురువుగారు తన తండ్రిని కలవడానికి వచ్చినప్పుడు ఆయనకు సవర్యలు చేస్తూ ఉండేది. 1947 జూన్ 19న తన తల్లి నవల్బాయి వెంట అడవిలో పశుగ్రాసాన్ని సేకరించి, ఆ గడ్డి మూట తలపై పెట్టుకుని తిరిగి వస్తుండగా, నగారా శబ్దము మరియు అరుపులు కేకలు వినిపించాయి. వెంటనే గడ్డి మూటను అక్కడే పడేసిఋ కాళీ బాయి గుంపు మధ్యకు దూసుకు వెళ్ళింది. తమ గ్రామంలోని ఉపాధ్యాయుడు సింగాలాల్ గారిని పోలీసులు వాహనానికి కట్టి ఈడ్చుకుపోతున్న దృశ్యాన్ని చూసింది. వెంటనే తన వద్ద ఉన్న పదునైన కొడవలితో ముందుకురికి ఆ సైన్యం ముందు నిలబడి 'మా మాస్టర్ గారిని ఎక్కడికి తీసుకెళ్తున్నారా..' అని గర్జిస్తూ రౌద్రంగా అరిచింది. ఆ సైన్యాధికారి ముందుకు రావద్దని, వస్తే నిన్ను తుపాకీతో కాల్చేస్తాను అని బెదిరించాడు. కాళీ బాయి 'పూజ్య గోవింద గురు' ప్రబోధించినట్లుగా 'ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాల్సిందే. దీన్ని ఎవరు ఆపలేరు. మరణం అనేది ఒక్కసారే వస్తుంది రా.. ' అని గర్జించింది. అప్పుడు ఆమె విరబూసిన జుట్టుతో అచ్చంగా కాళీమాత లాగా అవతరించింది. గురువుగారి బంధాలను తన కొడవలితో కోసి బంధ విముక్తుణ్ణి చేసింది. గురువుగారు తప్పించుకున్నారు కానీ, ఆ పోలీసు కాళీ బాయి ఛాతీ మీద తుపాకీతో కాల్చాడు. తన గురువును రక్షించడంలో, మాతృభూమిని రక్షించుకోవడంలో ఆమె జాతి అస్తిత్వం కోసం బలిదానం కాబడింది. ఈ ఘటన స్వాతంత్ర్యం రావడానికి 50 రోజుల ముందు అంటే 1947, జూన్ 25న జరిగింది. అతి చిన్న వయసులోనే కాళీ బాయి బలిదానం తర్వాత డోంగర్ పూర్ జిల్లా మాత్రమే కాక రాజస్థాన్ లోని అన్ని గ్రామాల్లో విద్యా జ్యోతి వెలుగుతోంది. అంటే నానక్ భీల్, కాళీ భాయిల పోరాట స్ఫూర్తి భారత జాతి కొనియాడదగినది.**



# ఆకుకూరలతో ఆరోగ్యం



**సదాశివనగర్, జూన్ 28 (సాక్ష్యం)**
ఆకుకూరల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు
మానవులకు ఎంతో మేలు ఆకుకూరలను తరిగి కడగడం వల్ల వాటిలోని పోషకాలు నీటిలో కలిసిపోయి నష్టపోతాయి కాబట్టి ఎప్పుడు ఆకుకూరలను ఆకులతో సహా ముందుగా శు భ్రంగా కడిగి ఆ తర్వాతే సన్నగా తరగాలి అలాగే వీటిని ఎక్కువ సేపు ఉడికించకుండా లైట్ గా ఉడికించడం వల్ల విటమిన్స్ అన్ని అలాగే ఉంటాయి

**ఆకుకూరల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు**

–విటమిన్లు మరియు ఖనిజాలు వీటిలో విటమిన్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉ ంటాయి

–రోగనిరోధక శక్తి ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి ఎముకలను బలంగా ఉంచుతాయి.

–గుండె ఆరోగ్యం పాలకూర వంటివి గుండె జబ్బుల[illegible]కుండా కాపాడుతాయి ఆరోగ్య నిపుణుల సూచన ప్రకారం మనం తీసుకునే నిత్య ఆహారంలో దాదాపు 20 శాతం ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలి.

–ఆకుకూరలు తినడం వల్ల చిన్నపిల్లలో పెద్దవాళ్లు ఎముకలు బలంగా మారుతాయి.

–ఆకుకూరలు తినడం వల్ల జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుంది

–ఆకుకూరలు తినడం వల్ల రోగ నిధులకు శక్తి అన్ని వయసుల వారికి ఎక్కువగా ఉ ంటుంది.

–మీకు ఏదైనా నిర్దిష్టమైన ఆకుకూర ఉ దాహరణకు పాలకూర గోంగూర మచ్చలి కూర గురించి లేదా దానిని తినడం వల్ల కలిగే లాభాల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవాలనుకుంటున్నారా అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలను ఈత గ్రామస్థాయిలో ఉన్న ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి